క్లుప్తంగా

చేతి పంపు మరమ్మతులకు శిక్షణ



సహాయకులకు శిక్షణ ఇస్తున్న ఎంపీడీ

తలకొండపల్లి: తాగునీటి సరఫరా సహాయకులకు చేతి పంపు మరమ్మతుపై శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ రఘు మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం తాగునీటిని అందించాలనే లక్ష్యంతో బోర్ పంపు మరమ్మతుల శిక్షణ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం మరమ్మతు అంశంపై సహాయకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈ ప్రణీత్, కేతన్, నీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి తప్పనిసరి



డీజే నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ శివప్రసాద్

కడ్తాల్: దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా అనుమతి లేకుండా డీజేలు పెట్టవద్దని, నిబంధలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ శివ ప్రసాద్ హెచ్చరించారు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధి డిజే సౌండ్ సిస్టమ్ నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. డీజేలతో శబ్ద కాలుష్యం ఎక్కువవుతుందని, ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వరప్రసాద్ తదితరులు ఉన్నారు.

నీటి సరఫరా సహాయకులకు శిక్షణ



పైప్‌లైన్ లీకేజీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆమనగల్లు: మండల పరిధి రాంనుంతల గ్రామం రైతువేదికలో తాగునీటి సహాయకుల శిక్షణ శిబిరం కొనసాగుతోంది. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో మూడో రోజు శనివారం పైప్‌లైన్, నల్లాల లీకేజీలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో భగీరథ డీఈఈ రామకృష్ణ, ఏఈలు సందీప్‌కుమార్, వాగ్దేవి, శరత్, శ్రావ్య, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



ఆలయ నూతన కమిటీ సభ్యులు

అబ్దుల్లాపూర్‌మెట్: గౌరెల్లి స్వయంభూ స్వర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల బోర్డు కమిటీ నూతన కార్యవర్గంతో శనివారం దేవాదయ శాఖ అధికారి ప్రణీత్ ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్‌గా నెల్లూరి రాజు, వైస్ చైర్మన్‌గా చెంచల శ్రీనివాస్, డైరెక్టర్లుగా గ్యార దివ్యదాస్, నీరుడి రాజు, చెట్టిగారి రాజేశ్ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామస్తులందరినీ సంఘటితం చేసి, ఆలయ పరిధిని పెంచేందుకు పాటుపడతానన్నారు. కార్యక్రమంలో ఎక్స్ అఫిషియో సభ్యుడు గోవర్ధనం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో చైన్ స్నాచర్?


ఇబ్రహీంపట్నం: తాగేందుకు నీరు కావాలని అడిగి, మహిళ మెడలోని బంగారు గొలుసును అపహరించిన నిందితుడిని పట్నం పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. శేరిగూడకు చెందిన భారతమ్మ, శుక్రవారం తన వ్యవసాయ పొలంలో పశువులకు మేత మేపుతుండగా.. నీరు కావాలంటూ వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోంచి గొలుసును లాక్కొని పరారైన సంగతి తెలిసిందే. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు.. సీసీ పుటేజీలను పరిశీలించి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో దుండగుని ఆచూకీ లభించినట్లుగా తెలిసింది. దేవరకొండ ప్రాంతానికి చెందినవాడిగా గుర్తించి, నగర శివారులోని చంపాపేటలో నిందితుడు అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నట్లు పోలీసులు కనుగొన్నట్లుగా సమాచారం.



అన్నపూర్ణదేవిగా.. వాసవీ కన్యకాపరమేశ్వరి



అన్నపూర్ణదేవిగా రాజరాజేశ్వరి



మైసిగండిలో.. గాయత్రీదేవిగా అన్నపూర్ణేశ్వరి

కొనసాగుతున్న శరన్నవరాత్రోత్సవాలు



ఆమనగల్లు: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



ఆమనగల్లు: అమ్మవారి సన్నిధిలో హోమం నిర్వహిస్తున్న భక్తులు



కడ్తాల్: మైసిగండిలో..

- మూడోరోజు అన్నపూర్ణ, గాయత్రీదేవిగా అనుగ్రహించిన అమ్మవారు
- ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గమ్మ
- ఆలయాల్లో భక్తజన సందోహం

ఆమనగల్లు/ఇబ్రహీంపట్నం/కడ్తాల్: దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడో రోజైన శనివారం ఆమనగల్లు కన్యకాపరమేశ్వరి దేవాలయం, ఇబ్రహీంపట్నం ఈశ్వరాంజనేయ స్వామి ఆలయంలో అన్నపూర్ణదేవిగా, కడ్తాల్‌లో మైసిగండిలో గాయత్రీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ, భక్తమార్కండేయస్వామి, సురసముద్రం చెరువు కట్ట మైసమ్మ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో అన్నపూర్ణ దేవికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, మాజీ సర్పంచ్ కేశవులు, ఆలయ కమిటీ చైర్మన్ వీరబొమ్మ రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు పాపిశెట్టి రాము, అర్థం లక్ష్మయ్య, నటరాజు యాదయ్య, చంద్రశేఖర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. కట్టమైసమ్మ సన్నిధి పూజాకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, స్థానికులు కుమారస్వామి, అరవింద్, మహేశ్ పాల్గొన్నారు.

మైసిగండిలో..

కడ్తాల్ మండలం మైసిగండి గ్రామం మైసమ్మ, శివరామాలయం అన్నపూర్ణేశ్వరి దేవి సన్నిధిలో వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా అన్నపూర్ణేశ్వరి దేవి.. గాయత్రీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, కలశ పూజ, విశేషపూజలు, యజ్ఞం, చండి హోమం, అర్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తజనం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ స్నేహలత, ఫౌండర్ ట్రస్టీ శిరోలి, నిర్వాహకులు భాస్కర్ నాయక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, అరుణ్‌కుమార్, ఆలయ అర్చక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఎక్వాయిపల్లిలో..

కడ్తాల్ మండల పరిధి ఎక్వాయిపల్లిలో కొలువైన దుర్గామాతకు కాంగ్రెస్ జిల్లా యువజన అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉమావతి బుగ్గయ్యగౌడ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమిని పురస్కరించుకుని, ఉత్సవ కమిటీకి రూ.50 వేలు విరాళం అందజేశారు. ఇందులో కరుణాకర్, ఉదయశ్రీ, సంతోషి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మధు, నాయకులు సుమన్, పాండు, మహేశ్, రాజు తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న శివానందస్వామి

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ భగవన్నామస్మరణ చేయాలని రామదూత ఆశ్రమం పీఠాధిపతులు శివానందస్వామి అన్నారు. శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం ఆయన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. దైవ కార్యక్రమాలు యజ్ఞాలు, హోమాలు, లోక కల్యాణానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు వివిధ రకాల అధ్యాత్మిక క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం శివానందస్వామిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు పాపిశెట్టి రాము, రమేశ్, సామల కృష్ణయ్య, ఆనంద్, బికుమాండ్ల ప్రదీప్, నర్సింహ, అర్థం లక్ష్మయ్య, చంద్రశేఖర్, నటరాజ్ యాదయ్య, సామల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డికి సన్మానం



మధుసూదన్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

మంచాల: గడ్డి అన్నారం వ్యవసాయ(పండ్ల) మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డిని కాంగ్రెస్ మంచాల నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం బాటసింగారంలో జరిగిన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం ఆ పార్టీ జిల్లా నాయకుడు కొంగర విష్ణు వర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో చిలుకను సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ.. పార్టీలో కష్టపడి పని చేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అందుకు నిదర్శనం మధుసూదన్‌రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు రమాకాంత్‌రెడ్డి, జంగయ్య, యాదయ్య, నాయకులు చంద్రయ్య, బుగ్గరాములు, బాష, ఎల్లేష్, రాజు, సురేష్, శ్రీను, నాగరాజు, పరమేష్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘పీఎంఎఫ్‌ఎంఈ’ తో స్టార్టప్‌లకు రుణం

- 35 శాతం సబ్సిడీపై రూ.10 లక్షల వరకు లోన్స్
- ఏపీడీ సూర్యారావు



మాట్లాడుతున్న ఏపీడీ సూర్యారావు

తలకొండపల్లి: పీఎంఎఫ్‌ఎంఈ (ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్) పథకంతో నిరుద్యోగ యువతకు మేలు చేకూరుతుందని ఏపీడీ సూర్యారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో 14 మహాశక్తి పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల, ఆమనగల్లు మండల కేంద్రాల సీసీలు, ఆపరేటర్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీడీ సూర్యారావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎంఎఫ్‌ఎంఈ పథకంలో తక్కువ వడ్డీకే పెట్టుబడిని పొంది నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడడంతో పాటు పది మందికి ఉపాధి కల్పించవచ్చన్నారు. సీఎంఎఫ్‌ఎంఈ ద్వారా 35 శాతం సబ్సిడీతో రూ.10 లక్షల రుణ సాయం అందుతుందన్నారు. మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకునే యువతకు కేంద్ర ప్రభుత్వం ఈ రుణ సాయం అందిస్తోందని తెలిపారు. ఆహార శుద్ధి పరిశ్రమలో చిన్న పరిశ్రమల ఏర్పాటుకు సాయం అందించడమే పథకం ఉద్దేశ్యమన్నారు. మహాశక్తి పథకాలైన పాడి పశువుల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, పాల పదార్థాల తయారీ, సంచార చేపల విక్రయ వాహనం, మహిళా శక్తి కుట్టు కేంద్రాలు, రాయితీపై వ్యవసాయ యంత్రాలు, సూక్ష్మ వ్యాపార పెట్టుబడి కార్యక్రమాలు, తదితర వాటి గురించి చర్చించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు స్వర్ణలత, బాలరాజు, నర్సింహ, విలాస్‌రావు, శ్రీనిధి, అనిల్, ఏపీఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే ట్రస్ట్ లక్ష్యం

కడ్తాల్: పేద ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలను మరింత విస్తృతం చేస్తామని ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధి గానుగుమార్లతండాలో అనారోగ్యంతో బాధపడుతూ మోతి అనే మహిళ మృతి చెందారు. విషయం తెలుసుకున్న దశరథ.. శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు బీమన్, శ్రీను, శారద, పాండు, సూర్య, కిషన్, రవి, మహేశ్, చందర్, అంజి ఉన్నారు.

నర్సరీలను సంరక్షించాలి

ఎంపీడీఓ బాలశంకర్

మంచాల: నర్సరీలను సంరక్షించాలని ఎంపీడీఓ బాల శంకర్ అన్నారు. శనివారం మండలంలోని సత్తితండాలో మనగ్రామం-మనసర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పచ్చదనం-పర్యావరణ పరిరక్షణలో భాగంగా నర్సరీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నర్సరీల్లో మొక్కలు పెంచి, గ్రామాల్లో నాటుతున్నట్లు వెల్లడించారు. నర్సరీల్లో కలుపు, పిచ్చి మొక్కలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. విత్తనాలు విత్తడం మొదలు.. మొక్కలు నాటే వరకు తగిన జాగ్రతలు పాటించాలని, మొక్క ఎండిపోకుండా, చనిపోకుండా నీరు బాగా పట్టాలని ఆదేశించారు. ఎంపీఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

తలకొండపల్లి: దసరా సందర్భంగా సంఘాయిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి శనివారం హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ముక్తాల నర్సింహులు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, హరిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

తుక్కుగూడ: చిన్నారులను చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న క్రీడారంగంలో ప్రోత్సహించాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ సూచించారు. ఈ నెల7,8 తేదీల్లో మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ స్కేటింగ్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు కేఎల్లార్‌ను శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కేటింగ్ పోటీలకు వచ్చే చిన్నారులు, వారి తల్లిదండ్రులకు నిర్వాహకులు మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు. ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

త్వరలో రోడ్డు మరమ్మతు

ఆర్‌అండ్‌బీ ఏఈ రవితేజ



తలకొండపల్లి-మిడ్జిల్ రోడ్డును పరిశీలిస్తున్న ఏఈ, నాయకులు

తలకొండపల్లి: వారం రోజుల్లో తలకొండపల్లి-మిడ్జిల్ రహదారి మరమ్మతు పనులు చేయించి, రవాణా సౌకర్యాన్ని మెరుగు పరుస్తామని ఆర్‌అండ్‌బీ ఏఈ రవితేజ అన్నారు. మండల కేంద్రం నుంచి మిడ్జిల్‌కు వెళ్లే రహదారి మధ్యలో అసంపూర్తిగా రోడ్డు పనులు నిలిచిపోయాయి. దీంతో రహదారిలో గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. ఫలితంగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. ప్రయాణీకులు ఇక్కట్లు పడుతున్నారు. ఈ మార్గంలో 4 బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉంది. రోడ్డు చదును పనులు చేపట్టాల్సి ఉండగా.. ఇదే విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం ఏఈ.. రహదారిని సందర్శించారు. ఎక్కడెక్కడ వంతెనల నిర్మాణం చేపట్టాలి, చదును పనులు ఏ మేరకు చేయించాలని పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అజీజ్, అంబాజీ, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డిగ్రీ కృష్ణ, రవి, నర్సింహుల తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న చైర్మన్ నిరంజన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. పురపాలిక నిధులు రూ.28 లక్షలతో వాటర్ పైప్‌లైన్, సీసీరోడ్డు పనులు 11,8వ వార్డుల్లో ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. దశలవారీగా వార్డులను అభివృద్ధి చేయిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వార్డుల్లో 90 శాతం పనులు పూర్తి చేయించామని తెలిపారు. తాగునీరు, వీధి దీపాలు, భూగర్భ డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని, ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కమాండ్ల యాదగిరి, కౌన్సిలర్లు గోపగల్ల మహేందర్, మర్రి అర్చన, పుర పెద్దలు పైళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, లింగారెడ్డి, రవీందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, కాకి రవీందర్ ముదిరాజ్, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సభ్యత్వ నమోదులో కల్యాణ్‌నాయక్ తదితరులు

- పార్టీని మరింత బలోపేతం చేయాలి
- బీజేపీ గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్

కడ్తాల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కల్యాణ్‌నాయక్ అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. శనివారం మండల పరిధి గానుగుమార్లతండా, పుల్లేరుబోడ్‌తండా, పోచమ్మగడ్డతండా, కానుగుబావితండాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణ్ నాయక్.. సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం ఆయన మట్లాడుతూ.. నిజాయితీ, నిబద్ధత, సిద్ధాంతాలతో పార్టీ అంచెలంచెలుగా అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి, ప్రధాని మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి, పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ గిరిజనమోర్చా రాష్ట్ర నాయకుడు శంకర్ నాయక్, ఎస్టీమోర్చా జిల్లా ఇన్‌చార్జి భాస్కర్ నాయక్, ఎస్టీమోర్చా జిల్లా అధ్యక్షుడు సాయిలాల్ నాయక్, నాయకులు ప్రేమ్‌కుమార్, మునేశ్, శ్రీశైలం, పత్యా, లక్ష్మణ్, రమేశ్, రాజేశ్, మల్లేశ్, వెంకటేశ్, వినోద్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తుంటే, ఆయనపై బీఆర్‌ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సక్రమంగా రూ.లక్ష రుణమాఫీ చేయలేదని, అనేక హామీలను నెరవేర్చకుండా కాలం వెల్లదీశారని విమర్శించారు. అందుకే ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని తెలిపారు. రుణమాఫీ పొందని రైతులు అధైర్య పడొద్దని, త్వరలోనే లబ్ధిపొందుతారని చెప్పారు. సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, సేవాదళ్ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, కోఆప్షన్ మాజీ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు యాదగిరిరెడ్డి, జహంగీర్ అలీ, మహేశ్, రాజేశ్, శ్రీకాంత్, మహేశ్, మహేందర్, మధు, విజేందర్ తదితరులు ఉన్నారు.

సంబురంగా పుష్పోత్సవం



ఇబ్రహీంపట్నం: కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు, అధ్యాపకులు

ఇబ్రహీంపట్నం: బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగోరోజైన శనివారం పట్నంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి తీరొక్కపూలతో నాన బియ్యం బతుకమ్మను పేర్చారు. ఒక చోటకు చేర్చి, భక్తి శ్రద్ధలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భూపాల్ మాట్లాడుతూ.. బతుకమ్మ సంబురాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీతి అని పేర్కొన్నారు. మనలో ఐక్యతను చాటుతుందని తెలిపారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి బతుకమ్మను పేర్చారు. ఒక చోటకు చేర్చి ఆడిపాడారు. అనంతరం పాటలు పాడుతూ.. ఊరేగింపుగా వెళ్లి, సురసముద్రం చెరువులో నిమజ్జనం చేశారు. ప్రిన్సిపాల్ మాధవరావ్, స్థానిక లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు రాము, అధ్యాపకులు కృష్ణయ్య, వెంకటయ్య, జైపాల్, పర్వతాలు, లక్ష్మణ, విష్ణు ఉన్నారు.



ఆమనగల్లు: కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు



మంచాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386